
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి

ఆదివారం 18 జనవరి 2026 6 పేజీలు


# అంచనాలు తలకిందులు....!

## - మారిన రిజర్వేషన్లు - పక్క వార్డులకు పరుగులు

## - రిజర్వేషన్ల ప్రకటనతో అయోమయంలో అభ్యర్థులు..




**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

**కామారెడ్డి జిల్లాలోని పురపాలక సంఘాలకు సంబందించిన ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరింది. ఇకా నామినేషన్ ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుంది. అనుకున్నట్లుగానే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లు వెలువడ్డాయి. అందులో భాగంగా కామారెడ్డి లో రిజర్వేషన్లపై శనివారం స్పష్టత వచ్చింది. కామారెడ్డి మున్సిపాలిటీ లో 49 వార్డులు ఉన్నాయి. అలాగే ఈ సారి మున్సిపల్ చైర్మన్ బీసీ మహిళకు ఖరారైంది. కాగా 49 వార్డులకు సైతం రిజర్వేషన్లు ప్రకటించారు. శనివారం కామా రెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో ఆయా రాజ కీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రా పద్దతిన ఖరారు చేశారు. కాగా ఒక్కసారిగా కామారెడ్డి లో రిజర్వేషన్ ప్రటకనతో ఆశావాహుల్లో ఉత్కంఠగా మారింది.**

**- అంచనాలు తలకిందులు...?**

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో రిజర్వేషన్ల కేటాయింపుతో అంతా తలకిందులుగా మారినట్లయింది. గత సంవత్సరాలు గా ఆశలు పెట్టుకున్న నాయకులకు కలిసిరానట్లయింది. తమకే రిజర్వేషన్ అనుకూలంగా వస్తుందనుకొని ధీమాగా ఉన్న రాజకీయ నాయకుల ఆశలపై రిజర్వేషన్లు ఒకసారిగా తలకిందులుగా మారాయి. దీంతో ఆయా వార్డుల్లో పోటీ చేద్దామని భావించిన నాయకుల్లో అయోమయం నెలకొంది. కామారెడ్డి లో రిజర్వేషన్ల ప్రకటనతో ఉత్కంఠగా మారింది. అయితే కొంత మందికి కలిసివచ్చినా మిగతా వారికి మాత్రం రిజర్వేషన్లు కలిసిరాలేదని తమ రాజకీయ భవితవ్యం ఎలా అనేది సందిగ్ధంలో పడ్డారు.

**- పక్క వార్డులకు పరుగులు...**

కామారెడ్డిలో మొన్నటి వరకు ఉన్న రిజర్వేషన్లు కొంత అటు ఇటుగా వస్తే సతుల స్థానంలో పతులు, పతుల స్థానంలో వారి సతీమణులను పోటీలో దింపొచ్చనే భావనలో ఉన్నప్పటికీ అటువంటి వార్డులోనూ పూర్తి భిన్నంగా రిజర్వేషన్లు వచ్చాయి. దీంతో తమ వార్డు కాకుండా పక్క వార్డులో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి పరుగులు పెట్టే పరిస్థితుల్లో ఉన్నారు.కామారెడ్డిలో ఈ సారి ఎలాగైనా గెలవాలని అన్ని విధాలుగా రంగం సిద్ధం చేసుకున్నా ఇప్పుడు రిజర్వేషన్ అనుకూలంగా లేకపోవడంతో పక్క వార్డుల్లో పట్టు కోసం ప్రయత్నం చేస్తున్నారు.

**- రిజర్వేషన్ల ప్రకటనతో అయోమయంలో అభ్యర్థులు..**

కామారెడ్డి మున్సిపాలిటీకి రిజర్వేషన్ల ప్రకటన అనంతరం పోటీదారుల్లో అయోమయం నెలకొంది.తమకు అనుకూలంగా రిజర్వేషన్ రాకపోవడం పట్ల ప్రత్యామ్నాయ చర్యలపై ఆరా తీస్తున్నారు. మొన్నటి వరకూ కౌన్సిలర్లు గా పని చేసి ఇప్పుడు రిజర్వేషన్లు కలిసి రాకపోవడంతో చాలా మంది గతంలో పని చేసిన కౌన్సిలర్లకు అయోమయ పరిస్థితి నెలకొంది. అయితే వారి వ్యక్తిగత బలాలు, పార్టీల ఎంపికతో ఇతర వార్డులో గెలుస్తామా లేదా అనే కోణంలో ఆలోచనలో పడ్డారు. ఒకవేళ తమ వార్డులో మీకు పని చేస్తే ..మీ వార్డు లో మాకు సహకరించేలా చూడాలని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా కామారెడ్డి లో రిజర్వేషన్లు ఒక్కసారిగా తల కిందులు చేశాయి.అయినప్పటికీ ఆయా వార్డుల్లో కొందరు ఈ సారి కొత్త వారు సైతం ఉత్సాహం చూపడం తమకు కలిసి వచ్చిందని అంటుంటే గతంలో కౌన్సిలర్లకు కాస్త ఈ రిజర్వేషన్ల అంశం వారి అంచనాలను తారుమారు చేసినట్లు కన్పిస్తుంది. ఏది ఏమైనప్పటికీ కామారెడ్డి మున్సిపాలిటీ రిజర్వేషన్ల ప్రకటనతో ఆశావాహుల్లో మరింత ఉత్కంఠంగా మారింది.మారిన రాజకీయ రిజర్వేషన్ల వల్ల ఆయా పార్టీలు ఎటువంటి వ్యూహంతో ముందుకెళ్తాయో వేచి చూడాల్సిందే.

# కామారెడ్డి మున్సిపల్ పీఠం మహిళదే

## - మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ల ఖరారు

**సూర్య కామారెడ్డి,జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి మున్సిపల్ పీఠం బీసీ మహిళకు రిజర్వేషన్ కేటాయించారు. శనివారం రిజర్వేషన్ల వివరాలను ప్రకటించారు. కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో వార్డుల వారి రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఒకటో వార్డు జనరల్, రెండవ వార్డ్ ఎస్టి, మూడవ వార్డు జనరల్, నాలుగో వార్డ్ బీసీ జనరల్, ఐదవ వార్డ్ జనరల్ మహిళ, ఆరవ వార్డు బిసి జనరల్, ఏడవ వార్డు బీసీ మహిళ, 8వ వార్డు జనరల్, 9వ వార్డు జనరల్, పదో వార్డు జనరల్ మహిళ, 11వ వార్డు జనరల్ మహిళ, 12వ వార్డు జనరల్ మహిళ, 13వ వార్డు ఎస్సీ మహిళ, 14వ వార్డు బీసీ మహిళ, 15వ వార్డు బీసీ మహిళ, 16వ వార్డు బీసీ మహిళ, 17వ వార్డు బీసీ జనరల్,18 వ వార్డ్ జనరల్, 19వ వార్డు జనరల్, 20వ వార్డు ఎస్సీ మహిళ, 21వ వార్డు జనరల్ మహిళ, 22వ వార్డు జనరల్ మహిళ, 23వ వార్డు జనరల్, 24వ వార్డు బీసీ జనరల్, 25 వార్డు బీసీ జనరల్, 26వ వార్డు ఎస్సీ జనరల్, 27వ వార్డు జనరల్ మహిళ, 28వ వార్డు జనరల్, 29వ వార్డు జనరల్, 30వ వార్డు జనరల్ మహిళ, 31 వ వార్డు జనరల్, 32వ వార్డు ఎస్సీ జనరల్, 33 వ వార్డు జనరల్, 34వ వార్డు బీసీ మహిళ, 35 వార్డు జనరల్ మహిళ, 36వ వార్డు బీసీ జనరల్, 37వ వార్డు బీసీ జనరల్, 38వ వార్డు బీసీ మహిళ, 39వ వార్డు జనరల్, 40 వ వార్డ్ బీసీ మహిళ, 41వ వార్డు జనరల్ మహిళ, 42వ వార్డు జనరల్ మహిళ, 43వ వార్డు బీసీ జనరల్, 44వ వార్డు జనరల్ మహిళ, 45వ వార్డు బీసీ జనరల్, 46వ వార్డు జనరల్, 47 వ వార్డు బీసీ మహిళ, 48 వ వార్డు బీసీ మహిళ, 49 వ వార్డు బీసీ జనరల్ రిజర్వేషన్లను పలుపాటిల నాయకుల ముందు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగువాన్, అసిస్టెంట్ కలెక్టర్ విక్టర్, లు డ్రా పద్ధతిలో తీసి మహిళా రిజర్వేషన్లను ఖరార్ చేశారు.

# అరగంటలోనే తల్లి చెంతకు చేరిన చిన్నారి

## - కామారెడ్డి పట్టణ పోలీసుల తక్షణ స్పందన

## - పట్టణ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండలంలోని ఫరీద్ పేట్ గ్రామానికి చెందిన యస్. సబిత తేది జనవరి 16.2026 నాడు తమ పిల్లలతో కలిసి పాల్వంచ-మర్రి బస్సులో కామారెడ్డికి ప్రయాణిస్తున్నారు.బస్సులో ప్రయాణికులు అధికంగా ఉండటంతో, తనకు తెలియకుండానే మార్గమధ్యంలో ఆమె కూతురు సుదీక్ష అలియాస్ చెర్రీ (7 సంవత్సరాలు) బస్సు నుండి దిగిపోయింది. బస్సు దిగిన అనంతరం కూతురు కనిపించకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురైన సబిత వెంటనే కామారెడ్డి పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న వెంటనే కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ నరహరి ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రకి ,ఏఎస్పీ బి. చైతన్య రెడ్డికి తెలియపరచారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్హెచ్ఓ నరహరి ఆధ్వర్యంలో తక్షణమే ఐదు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. బస్ స్టాండ్ పరిసర ప్రాంతాలు, రహదారులు,సీసీటీవీ కెమెరాల ఆధారంగా పోలీసులు వేగవంతమైన గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు చేపట్టిన సమన్వయంతో కూడిన చర్యల ఫలితంగా, కేవలం అరగంట వ్యవధిలోనే తప్పిపోయిన చిన్నారి సుదీక్షను సురక్షితంగా గుర్తించి ఆమె తల్లి చెంతకు చేర్చారు. తప్పిపోయిన ఏడేళ్ల చిన్నారిని అతి తక్కువ సమయంలో గుర్తించి తల్లికి అప్పగించినందుకు గాను కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర ఎస్హెచ్ఓ నరహరితో పాటు ఈ ఆపరేషన్లో పాల్గొన్న పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# మహిళా సాధికారత దిశగా మరో ముందడుగు

## - రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడలో డ్వాక్రా, మెప్మా మహిళలకు స్వయం ఉపాధి పై అవగాహన సదస్సు బాన్సువాడ పట్టణంలోని పాత వీక్లీ మార్కెట్ (ఇంటిగ్రేటెడ్ మార్కెట్) భవనంలో బాన్సువాడ పట్టణ డ్వాక్రా, మెప్మా మహిళలకు స్వయం ఉపా ధిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు,బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాల నే లక్ష్యంతో డ్వాక్రా సంఘాలకు పెద్దపీట వేస్తూ వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోంది. మహిళలు స్వయం ఉపాధి ద్వారా నెలవారీ ఆదా యం సంపాదించి కుటుంబ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించేలా ప్రోత్సహిస్తున్నట్లు సమావేశంలో వివరించారు.కుటీర పరిశ్రమల ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు విస్తృత అవకాశాలు ఉన్నట్లు అవగాహన కల్పించారు. మహిళలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలనే ఉద్దేశంతో హైదరాబాద్లోని ఒక ప్రైవేటు పరిశ్రమ సహకా రంతో ఫుడ్ ప్రాసెసింగ్ యంత్రాలను తీసుకువచ్చి, వాటి పని విధానంపై మహిళలకు ప్రాయోగిక అవగాహన కల్పించారన్నారు.మహిళలు తమకు నచ్చిన రంగాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని స్వయం ఉపాధి పొందవచ్చని ఈ సందర్భంగా (మిగతా 2లో)

# ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉత్సాహంగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ

## - గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్
## - ఎంపీడీవో తహరా బేగం ...! - ఎంపీ ఓ ప్రకాష్ - ఎస్సై బొజ్జ మహేష్

**సూర్య,ఎల్లారెడ్డి**

గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ టోర్నమెంట్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నదని ఎంపీడీవో తాహర బేగం, ఎంపీ ఓ ప్రకాష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ టార్చ్ ర్యాలీని తాసిల్దార్ ప్రేమ్ కుమార్ తో క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ ర్యాలీ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రధానా రహదారి మీదుగా స్థానిక బస్టాండ్ మీదగా గాంధీచౌక్ వరకు కాగడాన్ని పట్టుకొని కొనసాగించారు ఈ సందర్భంగా ఎంపీడీవో తహెరా బేగం ,ఎంపీ ఓ ప్రకాష్ మాట్లాడారు గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులకు అవకాశం కల్పించడమే సీఎం




కప్ టోర్నమెంట్ ఉద్దేశం అన్నారు. సీఎం కప్ టోర్నమెంట్ మండల కేంద్రంలో ఈ నెల 28 నుంచి 31 వరకు, నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సీఎం కప్ టోర్నమెంట్ క్రీడల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించడం ద్వారా రాష్ట్ర స్థాయికి ఎదగాలని కోరారు. యువత ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని విజేతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం తహసిల్దార్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించి వారికి అవకాశాలు కల్పించడం కొత్త విధానం నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహించడం ఒక విశేషమని కొనియాడారు , అనంతరం విద్యాధికారి లింగాపురం రాజులు మాట్లాడుతూ ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని కోరారు అనంతరం ఎస్సై బొజ్జ మహేష్ మాట్లాడుతూ సీఎం కప్ 2025 కు ప్రభుత్వం పోటీల నిర్వహణకు సిద్ధమైందని అన్నారు టార్చ్ ర్యాలీ లు ప్రారంభమయ్యాయని అధికారుల ప్రాముఖ్యత వివరిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు కార్యక్రమంలో ఎంపీడీవో తార వేగం, ఎంపీవొ ప్రకాష్, విద్యాధికారి లింగాపురం రాజులు, పాఠశాలల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాళ్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా విక్రయాలపై పోలీసుల విస్తృత తనిఖీలు

## - చైనా మాంజా ను అమ్మినా, వాడినా కఠిన చర్యలే - ఎస్సై భార్గవ్ గౌడ్

**సూర్య , నాగిరెడ్డి పేట్**

ప్రజలకు, పక్షులకు హాని కలిగించే చైనా మాంజాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్, దుకాణదారులను హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని గాలిపటాలు అమ్ముతున్న షాపులను విస్తృత తనిఖీలు నిర్వహించారు.దుకాణంలో ఉన్న పలు మాంజాలను ఆయన పరిశీలించారు. చైనా మంజాలను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని దుకాణదారులను హెచ్చరించారు. ఈ




సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...పతంగుల దుకాణాలపై తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు ఎటువంటి చైనా మాంజాలు దొరకలేదన్నారు. ప్రమాదాలు తెచ్చే పెట్టే చైనా మంజాలపై యువకులకు,ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. యువకులు చైనా మాంజా లను వాడవద్దని సూచించారు. పోలీస్,సిబ్బంది పతంగుల దుకాణాలపై నిఘా పెట్టామని, చైనా మాంజా ను నిల్వ ఉంచినా, విక్రయించినా, వినియోగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు, మండలంలో ఎక్కడైనా చైనా మాంజా విక్రయాలు జరిగితే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.

# మున్సిపల్ రిజర్వేషన్ స్థానాలను ప్రకటించిన మున్సిపల్ కమిషనర్ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి,**



ఎల్లారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా శనివారం మున్సిపల్ కార్యాలయంలో విలేకరు లతో మాట్లాడారు ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మున్సిపాలిటీ లోని 12 వార్డుల వారీగా రిజర్వేషన్ ఖరారు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఏ మహేష్ కుమార్ తెలిపారుతెలంగాణ ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు మేరకు , జిల్లా కలెక్టర్ కామారెడ్డి అధ్యర్యంలో మున్సిపాలిటీ,చైర్మన్ జనరల్, ఎల్లారెడ్డి పరిధిలోని 12 వార్డ్ ల రిజర్వేషన్ ఖరారు చేశామని కింది విధంగా వార్డ్ లు. రిజర్వేషన్ ప్రకారమే ఎన్నికల నిర్వహణ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. 1వ వార్డ్.జనరల్ (మహిళ) 2వ వార్డ జనరల్ (మహిళ) 3వ వార్డ్. బి సి (మహిళ) 4వ వార్డ్. జనరల్ (మహిళ) 5వ వార్డ్ ఎస్ సి 6వ వార్డ్ జనరల్ 7వ వార్డ్ జనరల్ (మహిళ) 8వ వార్డ్. జనరల్ 9వ వార్డ్. బి సి 10వ వార్డ్ బి సి 11వ వార్డ్ ఎస్ సి (మహిళ)12వ వార్డ్ ఎస్ టి గా ప్రకటించినట్లు తెలిపారు.

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన తాహసిల్దార్

**సూర్య - నవీపేట్**



నూతన సంవత్సర సూర్య దినపత్రిక క్యాలెండర్ ను తహసిల్దార్ వెంకట్ రమణ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సూర్య దినపత్రిక కుటుంబ సభ్యులకు, మండల ప్రజలకు, ప్రజాప్రతినిధు లకు, అధికారుల కు, ఉద్యోగ సిబ్బందికి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాం క్షలు తెలియజేశారు. ప్రజా పాలనలో పత్రికలు, ప్రజలు భాగస్వాములు కావల సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తు ప్రజల వాస్తవ సమస్యలను పత్రికలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూడాలని సూచించారు. ప్రజా సమస్యలను ఎప్పటి కప్పుడు అధికారుల దృష్టికి తీసు కెళ్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తు న్న సూర్య దినపత్రిక కు ధన్యవా దాలు తెలుపుతూ, సూర్య దినపత్రిక సేవ లను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ఉప తాహసిల్దార్ రంజిత్ కుమార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిలు, సూర్య దినపత్రిక విలేఖరి అబ్బన్న పాల్గొన్నారు.

# జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల రిజర్వేషన్లు ఖరారు చేసిన జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి , ఎల్లారెడ్డి, బిచ్కుంద , బాన్సువాడ మున్సిపాలిటీల వార్డుల రిజర్వేషన్లు ఖరారు. జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. తెలిపారు. కామారెడ్డి జిల్లా పరిధిలోని నాలుగు మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ లాటరీ పద్ధతిలో నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకత తో రిజర్వేషన్ ప్రక్రియను చేపట్టినట్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు , సంబంధిత అధికారుల సమక్షంలో లాటరీ ప్రక్రియ పూర్తయినట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలు,మార్గదర్శకాలకు అనుగుణంగా ఖరారు చేయబడ్డాయి. లాటరీ ద్వారా ఖరారైన రిజర్వేషన్ల పూర్తి వివరాలను ప్రభుత్వం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కి నివేదించనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లు విక్టర్, మధుమొహాన్, సంబంధిత మున్సిపల్ అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పగడ్బందీ చర్యలు తీసుకున్నారు.

# సరస్వతివిగ్రహంప్రారంభం

**సూర్య రాజంపేట**



రాజంపేట బాలికల జిల్లా పరిషత్తు పాఠశాలలో, గంగవరం విజయలక్ష్మి ఆంజనేయ శర్మ ప్రేరణతో, రాజంపేట వాస్తవ్యులుమొలుగుచంద్రమౌళి గుప్త, కుటుంబ సభ్యులు, ఆర్థికసహాయంతో, సరస్వతీ దేవి పీఠమును నిర్మాణము చేసి, హెడ్మాస్టరు టీచర్ల సమక్షంలోసరస్వతిపూజ చేసి సమర్పించినారు. హెడ్-మిస్ట్రెస్-బందం విజయలక్ష్మి-టీచర్స్- సిబ్బంది,పాఠశాల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేసినారు..

# మహిళా సాధికారత దిశగా మరో ముందడుగు

(మొదటి పేజి తరువాయి)

వివరించారు.ముఖ్యంగా ఆహార పదార్థాల తయా రీ, అలంకరణ వస్తువులు, వస్త్ర పరిశ్రమ,చేతి వృత్తులు,వ్యవసాయ ఉత్పత్తుల ఆధారిత పరిశ్ర మల ద్వారా మంచి ఆదాయం పొందే అవకాశాలు ఉన్నట్లు తెలియజేశారు. ఇప్పటికే ఇందిరమ్మ క్యాం టీన్ల నిర్వహణ బాధ్యతలను డ్వాక్రా సంఘాలు సమర్థవంతంగా నిర్వహిస్తూ విజయవంతంగా ముందుకు సాగుతున్నాయన్నారు. ఇది మహిళా సంఘాల సామర్థ్యా నికి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ అవగాహన సదస్సులో బాన్సువాడ పట్టణ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, డ్వాక్రా మహిళలు, మెప్మా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళల్లో స్వయం ఉపాధిపై అవగాహన పెంపొందించడంతో పాటు ఆర్థిక స్వావలంబన దిశగా ముందడుగు వేయడంలో ఈ కార్యక్రమం కీలకంగా నిలిచింది.

# మసన్ పల్లి సర్పంచ్ సునశీద కు ఘన సన్మానం

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండలం లోని మసన్ పల్లి గ్రామ పంచాయతీకి ఎన్నికైన సర్పంచ్ సునశీద ను మాజీ జడ్పీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, శనివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సమిష్టి కృషితో మసన్ పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ విజేత కొండాపూర్ తాండ

**సూర్య,లింగంపేట్**



కంచుమల్ గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలో కొండాపూర్ తాండ,విజేతగా నిలువగా, కంచు మహల్ టీమ్ ద్వితీయ స్థానంలో నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరిం చుకొని లింగంపేట్ మండల ంలోని కంచుమాల్ గ్రామంలో శనివారం వాలీబాల్ పోటీలను నూతన పంచాయతీ పాలకవర్గ సభ్యులు,యువకులు నిర్వహించారు. రసవత్తరంగా కొనసాగిన ఈ వాలీబాల్ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు గ్రామ సర్పంచ్ బట్టు లావణ్య కాశీరాం, ఉప సర్పంచ్ అంజి చేతుల మీదుగావిజేతకు ట్రోఫీని 2500 ప్రైజ్ మనీ, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు,1500 రూపాయల ప్రైజ్ అందజే శారు. ఈ వాలీబాల్ క్రీడలకు గ్రామ పెద్దలు,కాషాగౌడ్,సంగయ్య, ఎగ్గడి సాయిలు,నరేష్ గౌడ్,బాలరాజు గౌడ్, కాశీరాం, గంగారాం,చిన్న గంగారం, సురేష్ గౌడ్,సంతోష్, నరేష్,రాజేష్ గౌడ్,శ్రీకాంత్,జిపిఓ ధర్మేంద్ర, పంచా యతీ కార్యదర్శి జైల్ సింగ్,గ్రామస్తులు, వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ దౌర్జన్యాలను అరికట్టండి..

## -పాలకవర్గానికి ఆరె కటికే సంఘం ఫిర్యాదు..

**సూర్య-నవీపేట్**



రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన నవీపేట్ మేకల సంతలో కాంట్రాక్టర్ దౌర్జన్యాలపై జిల్లా ఆరె కటికే సంఘం పంచాయతీ పాలకవర్గానికి శనివారం ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలు వసూలు పై ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడుతున్నారని, క్రయవిక్రయదారుల పై దాడులకు పాల్పడితే సంతకు ఎలా వస్తారని గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యుల సమక్షంలో కాంట్రాక్టర్ లను నిలదీశారు. మేకల క్రయ విక్రయదారులతో పాటు మేకల ను తీసుకువచ్చే వాహనాదారుల నుండి అధిక ధరలు వసూలు చేస్తుండడం తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పంచాయతీ పాలకవర్గం నిర్ణయించిన ధరల పట్టికను సంతలో ఏర్పాటు చేయాలని పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లగా కార్యదర్శి రవీందర్ నాయక్ ను వెంటనే ఏర్పాటు చేయా లని సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు పాలక సభ్యులు ఆదేశించారు. సంతను వేరే చోటికి మార్చడం వల్లనే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయ ని, లేదంటే సంతను ఇతర ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నిస్తామని ఆరె కటిక సంఘం జిల్లా అధ్యక్షులు రవీందర్ పాలకవర్గ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ నవీన్ రాజ్ మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధికి గుండెకాయ లాంటి మేకల సంతను కాపాడుకుంటూనే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమస్యలన్నీ పరిష్కరించేందుకు పాలకవర్గం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులను జిల్లా ఆరె కటికే సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సంఘం ప్రధాన కార్యదర్శి మోహన్, శ్రీనివాస్, రమేష్, రాజారాం, లక్ష్మణ్, అశోక్, పిల్లి శ్రీకాంత్, ఆనంద్, ఓం ప్రకాష్, వార్డు సభ్యులు ప్రమోద్, బునాది నవీన్, బునాది ప్రవీణ్, హర్షద్, రాహుల్ తదితరులున్నారు.

# మున్సిపల్ ఎన్నికలు.. వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖరారు!

**సూర్య బోధన్**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా శనివారం అధికారులు వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖరారు చేశారు. రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికల నగరా మోగనుంది. ఈ మేరకు ఎన్నికల సంఘం తుది ఓటరు జాబితా విడుదల చేసింది. పోలింగ్ కేంద్రాల లిస్ట్ సైతం ప్రకటించింది. ఇటీవల మున్సిపాలిటీల వారీగా రిజర్వేషన్లను ప్రభుత్వం ప్రకటించగా.. తాజాగా వార్డుల వారీగా అధికారులు ఖరారు చేశారు. శనివారం ఉదయం నిజామాబాద్ కలెక్టరేట్‌లో లక్కీ డ్రా ద్వారా వార్డుల రిజర్వేషన్లను ప్రకటించారు. ఈ మేరకు అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అందుబాటులో ఉన్న సమాచారం మేరకు ఖరారైన రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి.

**నిజామాబాద్ కార్పొరేషన్‌లో..**

నిజామాబాద్ కార్పొరేషన్‌లో మొత్తం 60 డివిజన్లు ఉన్నాయి. ఇందులో ఎస్సీ జనరల్‌కు 2, 40, 44, ఎస్సీ మహిళకు 17, 39 డివిజన్లను రిజర్వ్ చేశారు. ఎస్టీ జనరల్‌కు 13, బీసీ జనరల్‌కు 7, 14, 15, 28, 38, 42, 43, 46, 48, 51, 52, 58, బీసీ మహిళకు 12,



16, 20, 22, 23, 37, 41, 45, 56, 57, 59, 60 డివిజన్లు కేటాయించారు. జనరల్‌కు 1, 4, 5, 8, 10, 18, 19, 25, 26, 30, 35, 47, 50, 55, జనరల్ మహిళకు 3, 6, 9, 11, 21, 24, 27, 29, 31, 32, 33, 34, 36, 49, 53, 54 డివిజన్లను కేటాయించినట్లు సమాచారం.

**ఆర్మూర్‌లో..**

ఆర్మూర్ మున్సిపాలిటీలో మొత్తం 36 వార్డులు ఉన్నాయి. ఇందులో ఎస్టీ జనరల్‌కు రెండో వార్డు కేటాయించారు. ఎస్సీ మహిళకు 8, ఎస్సీ జనరల్‌కు 4వ వార్డును రిజర్వ్ చేశారు. బీసీ మహిళకు 01, 06, 17, 20, 22, 27, 28, బీసీ జనరల్‌కు 07, 10, 14, 18, 23, 24, 25 వార్డులు కేటాయించారు. జనరల్ మహిళకు 03, 05, 12, 15, 16, 19, 21, 29, 33, 36, జనరల్‌కు 09, 11, 13, 26, 30, 31, 32, 34, 35 వార్డులను రిజర్వ్ చేసినట్లు తెలిసింది.

**భీమ్‌గల్‌లో..**

భీమ్‌గల్ మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులు ఉన్నాయి. ఎస్సీ మహిళకు రెండో వార్డు, ఎస్సీ జనరల్‌కు 8, ఎస్టీ జనరల్ 11, బీసీ జనరల్‌కు 7, 9, బీసీ మహిళకు 12 వార్డు కేటాయించారు. జనరల్‌కు 1, 3, జనరల్ మహిళకు 4, 5, 6, 10 వార్డులు ఖరారైనట్లు సమాచారం.

**బోధన్‌లో..**

బోధన్ బల్దియాలో మొత్తం 38 వార్డులు ఉన్నాయి. అందులో ఎస్సీ మహిళకు 10, ఎస్సీ జనరల్ 13, 16 వార్డులు రిజర్వ్ అయ్యాయి. ఎస్టీ జనరల్ 24, బీసీ మహిళకు 4, 7, 8, 14, 19, 23, 35, బీసీ జనరల్‌కు 2, 5, 6, 9, 12, 22, 26, 34 వార్డు స్థానాలను కేటాయించారు. జనరల్ మహిళ 1, 3, 11, 20, 28, 29, 31, 32, 33, 36, 38, జనరల్‌కు 15, 17, 18, 21, 25, 27, 30, 37 వార్డులు ఖరారు చేసినట్లు తెలిసింది.

## ఆర్మూర్ రూరల్ సిఐగా గడ్డం జాన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**సూర్య బాల్కొండ**




ఆర్మూర్ రూరల్ సిఐగా గడ్డం జాన్ రెడ్డి శనివారం మండల కేంద్రంలోని రూరల్ సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు, అంతకుముందు రూరల్ సిఐగా విధులు నిర్వహించిన కే శ్రీధర్ రెడ్డి ఐజి కార్యలయం లో రిపోర్ట్ చేసారు. కరీంనగర్ త్రీ టౌన్ సిఐగా జాన్ రెడ్డి విధులు నిర్వర్తించి ఆర్మూర్ రూరల్ సిఐగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేస్తమన్నారు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సరిస్తామన్నారు, ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించి నూతన సిఐకు ఎస్ఐ కె శైలేందర్, పోలీస్ సిబ్బంది అభినందించారు.

## క్రీడలతో మానసికోల్లాసం
## బోధన్‌లో సీఎం కప్ ర్యాలీలో ఏసీపీ శ్రీనివాస్

**సూర్య బోధన్**



క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. సీఎం కప్ సందర్భంగా బోధన్ ఎంపీడీవో కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు క్రీడాకారులు కాగడాల ర్యాలీ నిర్వహించారు.ర్యాలిని ప్రారంభించిన ఏసీపీ శ్రీనివాస్ అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులు, యువకులు ఏదో ఒక క్రీడలో ప్రావీణ్యం సాధించి జాతీయస్థాయిలో ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. ప్రతిఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో టౌన్ సీఐ వెంకటనారాయణ, ఎంపీడీవో శంకర్ నాయక్, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రెటరీలు, ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మరో ప్రమాదానికి దగ్గర్లో పట్టించుకునే వారే లేరా?

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో దేవునిపల్లి ప్రధాన చౌరస్తాలో భగత్ సింగ్ సాక్షిగా జరిగినటువంటి సంఘటనలో గత ఐదు రోజులు అయినప్పటికిని కారును లారీ యాక్సిడెంట్ చేసిన సందర్భంలో కారును అక్కడే వదిలి వెళ్ళినటువంటి జమానులు కావచ్చు పట్టించుకోని అధికారులు కావచ్చు యంత్రాంగం కావచ్చు మరో ప్రమాదానికి కారణమ య్యే అవకాశం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు... నడిరోడ్డుపై ప్రమాదం జరిగి ఐదు రోజులు గడుస్తున్నా ఏ ఒక్క అధికారి, ట్రాఫిక్ పోలీస్ యంత్రాంగం, బాధ్యత గల వారు ఎవరు కూడా ఈ యొక్క వాహ నాన్ని పక్కకు తీయడం లేదు ప్రధాన రహదారి డాంబర్ రోడ్డుపై ఉండడం చేత వాహనదారులకు ఇబ్బందిగా నెలకొంది, తక్షణమే అధికారులు స్పందించి ప్రమాదానికి గురైన వాహనాన్ని తొలగించాలని పలువురు కోరారు.

## బదిలీ పై వెళ్తున్న సీఐను సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలో ఈరోజుఆర్మూర్ రూరల్ సీఐగా గత రెండు సంవత్సరాలుగా విధినిబద్ధతతో, నిస్వార్థ సేవలతో ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్న శ్రీధర్ రెడ్డి గ బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ బాల్కొండ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## మేకలకు గొర్రెలకు టీకాలు

**సూర్య వేల్పూర్**



ఈరోజు వేల్పూర్ మండ లం లోని పడగల్ గ్రామ ంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు మరియు మేకలకు ఉచిత అమ్మ తల్లి టీకాలు వేయ డం జరిగింది. ఈ కార్యక్ర మన్నీ గ్రామ సర్పంచ్ నల్ల రాజు మరియు ఉప సర్పంచ్ గైని నరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశువైద్య అధికారి అందరూ తప్పకుండా తమ జీవాలకు టీకాలు వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సిబ్బంది సురేష్, గంగాధర్, దయానంద్ పాల్గొన్నారు.

## సిఎం కప్-2025 టార్చ్ ర్యాలీ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలో రెండవ సిఎం కప్--2025 క్రీడా పోటీల ప్రచారార్థంగా శనివారం టార్చ్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని ఎంపీడీవో బాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే సిఎం కప్ లక్ష్యమని పేర్కొన్నారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఆరోగ్యకర జీవనశైలి, ఐక్యత పెరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జానకి, ఎంఈఓ, పీడీలు, వివిధ ఉన్నత పాఠశాలల హెడ్‌మా స్టర్లు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. అలాగే ఆశ కార్యకర్తలు, ఏడబ్ల్యూటీలు కూడా ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బాలురు, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, యూత్ క్లబ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని నినాదాలు చేస్తూ ర్యాలీని ముందుకు నడిపించారు.గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా భారీ సంఖ్యలో పాల్గొనడంతో ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సాగిన టార్చ్ ర్యాలీ ప్రజల్లో క్రీడలపై అవగాహన పెంచింది.సిఎం కప్–2025 పోటీల్లో యువత అధిక సంఖ్యలో



పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని అధికారులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ ర్యాలీతో రాజంపేట మండలంలో క్రీడా ఉత్సాహం మరింత పెరిగిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయవద్దని తీర్మానం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో నూతనంగా ఏర్పాటు చేయ తలపెట్టిన ఫ్యూజన్ హెల్త్ కేర్ ఫార్మా కంపెనీని ఏర్పాటు చేయవద్దని బిక్కనూర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.శనివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ ఆధ్వర్యంలో పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు.పాలకవర్గ సమావేశంలో ఫార్మా కంపెనీ విస్తరణ కొరకు ఈ నెల 7న జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా గ్రామ ప్రజల భవిష్యత్ కోసం ఫార్మా కంపెనీని ఏర్పాటు చేయవద్దని తీర్మానించారు. గ్రామపంచాయతీ తీర్మానాన్ని జిల్లా కలెక్టర్ కు పంపిస్తామని సర్పంచ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే పురస్కరించుకొని అడ్వకేట్ల... క్రికెట్ ...ఆటలు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కేంద్రం ఇందిరా గాంధీ స్టేడియం లో రిపబ్లిక్ డే సందర్భంగా కామారెడ్డి బార్ అసోసియేషన్ అడ్వకేట్స్ క్రికెట్ గేమ్ ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమం నాలుగు టీములుగా రెండు రోజులు జరుగుతుందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్. మాట్లాడుతూ క్రీడల వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు అని. కామారెడ్డి న్యాయవాదులు అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జి శంకర్ రెడ్డి జి జగన్నాథం కార్యదర్శి సురేందర్ రెడ్డి ట్రెజరర్ వేణు ప్రసాద్ స్పోర్ట్స్ సెక్రెటరీ జేపీ శ్రావణ్ గౌడ్ బి దామోదర్ రెడ్డి ఎం వెంకట్రామిరెడ్డి ఎం ఏ సలీం ఎల్ ఎన్ ఆజాద్ వి అమృత రావు. భార్గవ్. సంతోష్ సురేష్ దేనియల్ బిట్టు అఖిల్ కే గంగరాజు మరియు కామారెడ్డి కామారెడ్డి బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

**-సర్పంచ్ దివిటి రమేష్**

**సూర్యలింగంపేట్**



విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని శనివారం పోల్కంపేట్ గ్రామ సర్పంచ్ దివిటి రమేష్ ఉపాధ్యాయులకు సూచించారు. లింగంపేట్ మండలం పోల్కంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అయన పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులతో కలిసి సందర్శించారు. మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి వంటగదిని పరిశుభ్రంగా ఉంచి విద్యార్థులకు శుభ్రమైన భోజన అందించాలని మధ్యాహ్నం భోజన నిర్వహకులకు తెలిపారు.వీరి వెంట పంచాయతీ కార్యదర్శి అశ్వక్,గ్రామ ఉప సర్పంచ్ లలిత విట్టల్,వార్డ్ మెంబెర్ తలారి శ్రీనివాస్,గురుడు నరేష్ గౌడ్,గ్రామస్తుడు బద్రు,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,మధ్యాహ్న భోజన నిర్వహకులు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

సూర్య
www.suryaa.com

ఆదివారం 18 జనవరి 2026

# కార్మికుల సమస్యల పరిష్కారానికై శతజయంతి వేడుకల్లో పాల్గొనేందుకు చలో ఖమ్మం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి కేంద్రంలో కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎల్ దశరథ్ . ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి బాలరాజ్ ఈ సమావేశాన్ని కి హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు విరుద్ధంగా ఉందని అన్నారు. అదేవిధంగా గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేదని కార్మిక చట్టాలను ఉన్నత వర్గాలకు అనుకూలంగా పనిచేస్తున్నారని కార్మికులకు కనీసం



పెరిగే ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని పని భారం పని భద్రత ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాన్ని పకడ్బందీ అమలు చేయాలని పని గంటలను తగ్గించాలని. ప్రతి కార్మికులు పని భద్రత కల్పించాలని కార్మికులకు పెరిగిన ధరలు కనుగుణంగా కొత్త ప్రభుత్వం వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి బాలరాజ్ మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు దశరథ్ రైతు సంఘం జిల్లా కన్వీనర్ దేవయ్య ఏఐటీయూసీ. జి రాజు ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు. కి. శ్రీనివాస్ ఎండి రఫీక్ పద్మ సునీత అనిత సందీప్ లక్ష్మి నరసింహులు సంగమేశ్వర్ దశరథ్ దేవయ్య అఖిల రజిత. విజయలక్ష్మి పద్మ వీరేందర్ ప్రవీణ్ రమేష్ స్రవంతి సత్యం అర్జున్ ముస్లిం భాస్కర్ వాసవి మమత ఫాతిమా. కార్మికులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో జిల్లా సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

**సూర్య రెంజల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించినట్లు మండల అభివృద్ధి అధికారి కమలాకర్ తెలిపారు. శనివారం రెంజల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ తిరుపతి లలిత హన్మశీడ్లు ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి, ర్యాలీ నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని యువతి, యువకులు, విద్యార్థులకు క్రీడలలో నైపుణ్యం ప్రదర్శించిన ట్లయితే, శారీరక దృఢత్వానికి దోహదపడతాయన్నారు. సీఎం క్రీడ పోటీలను గ్రామీణ, మండల,జిల్లా, రాష్ట్ర స్థాయిలలో పోటీలను నిర్వహిం చడం జరుగుతుందని దీనిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు, నీలా కాంప్లెక్స్ హెచ్ఎం ఆదినారాయణ, అటాచ్ ఎస్సై రాజు, ఉపసర్పంచ్ మనస రాకేష్ రెడ్డి, వార్డు సభ్యులు షబ్బీర్, శ్రీను, రాజు, లలిత, పంచాయతీ కార్యదర్శి రాజేందర్రావు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి పేటలో ఉత్సాహంగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ

**- గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్**

**- ఎంపీడీవో ప్రవీణ్ కుమార్**

**సూర్య, నాగిరెడ్డి పేట్**



గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ టోర్నమెంట్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నదని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ టార్చ్ ర్యాలీని డిప్యూటీ ఎమ్మార్వో రాజేశ్వర్ తో కలిసి ఆయన క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ ర్యాలీ మండల కేంద్రంలోని రామాయణం మందిరం నుంచి ప్రధాన రహదారి మీదుగా ఎంపీడీవో కార్యాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులకు అవకాశం కల్పించడమే సీఎం కప్ టోర్నమెంట్ ఉద్దేశం అన్నారు. సీఎం కప్ టోర్నమెంట్ మండల కేంద్రంలో ఈ నెల 28 నుంచి 31 వరకు, నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ సీఎం కప్ టోర్నమెంట్ క్రీడల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించడం ద్వారా రాష్ట్ర స్థాయికి ఎదగాలని కోరారు. యువత ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని విజేతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,డిప్యూటీ ఎమ్మార్వో రాజేశ్వర్,ఎస్సై భార్గవ్ గౌడ్, గోపాల్ పేట్ గ్రామ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్ ,పీడీలు సబత్ కృష్ణ, సుకుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### క్రికెట్ పోటీల్లోనూ.... రహదారి భద్రతకు

## యువత మార్గదర్శిగా నిలవాలి.,...

**- రవాణా శాఖ అధికారులు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోనితాడ్వాయి మండల కేంద్రంలో, క్రికెట్ పోటీలలో విజేతలుగా నిలిచిన యువతకు శనివారం రోజున రవాణా శాఖ అధికారులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యువతలో రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ కీలక సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సహాయక మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్ కె మధుకర్ మాట్లాడుతూ, యువత రహదారి భద్రతకు మార్గదర్శకులుగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనంపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రాణాపాయాలు ఏర్పడతాయని హెచ్చరించారు. రహదారి నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని యువతను ఉద్దేశించి వివరించారు.ఈ కార్యక్రమంలో సహాయక మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్లు శ్రవణ్, కృష్ణ తేజ పాల్గొన్నారు.

### చలో ఖమ్మం పోస్టర్ను ఆవిష్కరించిన

## కమ్యూనిస్టు పార్టీ నాయకులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్సిపల్ వాటర్ సెక్షన్ విభాగంలో చలో ఖమ్మం భారత కమ్యూనిస్టు పార్టీ జనవరి 18 జరిగే బహిరంగ ర్యాలీ సభ పోస్టర్లను ఆవిష్కరించిన మున్సిపల్ కార్మిక ఏఐటీయూసీ నాయకులు ఈ సందర్భంగా మున్సిపల్ కార్మిక సంఘం. జిల్లా అధ్యక్షులు ఎం లక్ష్మణ్ మాట్లాడుతూ కార్మిక రైతుల ప్రజల సమస్యల పైన రేపు 18వ తేదీన ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనాలు పెరిగిన దానికి అనుగుణంగా అమలు చేయాలని ఆయన అన్నారు ఈ మహాసభకు గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతారని అదేవిధంగా నలుమూలల దేశం నుండి ప్రతినిధులు ఐదు లక్షలకు కార్మిక కర్షక విద్యార్థి మేధావులు సిపిఐ నాయకులు హాజరవుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు. ఎం లక్ష్మణ్. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి. పి బాలరాజ్. ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు. ఎల్. దశరథ్. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు ఎన్ నర్సింగ రావు. ఉపాధ్యక్షులు . జి రాజు ఆర్ లక్ష్మణ్ వై రాజిరెడ్డి ఎండి ఖలీముద్దీన్ ఆర్ సత్యం రాజ గౌడ్ సిహెచ్ రాజు దీపక్ పి శ్రీనివాస్. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

## మహిళా భవనం కోసం స్థలం కేటాయింపు

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం వన్నెల్ బి లో మహిళా భవనం కోసం కావలసిన స్థలాన్ని పరిశీలించి గ్రామ సర్పంచ్,పాలకమండలి స్థానికులు అధికారులకు అందజేశారు. మహిళా సమాఖ్య ద్వారా మంజూరైన పది లక్షల రూపాయలతో మహిళా భవనాన్ని నిర్మించనున్నారు. అలాగే అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన స్థలాలను పరిశీలించారు. మరియు రైతు గిడ్డంగి కి సంబంధించిన స్థలాలన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వన్నెల్ బి గ్రామ సర్పంచ్ బక్కూరు వినోద , ఉప సర్పంచ్ బక్కూరి భూమేశ్వర్, వార్డ్ మెంబర్లు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్, కారోబర్ భూషన్, స్థానిక అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీఎం కప్ టార్చ్ ర్యాలీ

**సూర్య వేల్పూర్**



రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్న దృష్ట వేల్పూర్ మండల కేంద్రంలోని ఇట్టి పోటీల కొరకై సీఎం కప్ టార్చ్ ర్యాలీని తీయడం జరిగింది. ఇందులో భాగంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యంరెడ్డి వైస్ చైర్మన్ నర్సారెడ్డి ఇట్టి ర్యాలీని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది .ఇందులో భాగంగా ప్రజాప్రతినిధులు విద్యార్థులకు క్రీడల్లో ఉత్సాహం చూపించి ప్రభుత్వం ఇట్టి అవకాశం కల్పించినందున యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడలు మానసికల్లాసానికి తోడ్పడతాయని ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమానికి ఆయా పాఠశాలల పిఈటిలు గంగారెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాలకిషన్, ఎంపీఓ సాయిలు, ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి పేట్ పోలీస్ స్టేషన్లో ముగ్గుల పోటీలు

**- ఆకట్టుకున్న సందేశాత్మక ముగ్గులు**

**సూర్య , నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డి పేట్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో శనివారం ఎస్సై భార్గవ్ గౌడ్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల మహిళలు విద్యార్థినిలు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై మహిళలు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. అందంగా ఆకర్షణీయంగా వేసిన ముగ్గులకు బహుమతులను ప్రకటించారు. విజేతలకు మొదటి బహుమతి బెస్త నవనీతకు 1200 నగదు,రెండోవ బహుమతి మోడల్ స్కూల్ 10వ తరగతి విద్యార్థి హేమలత కు 700 నగదు,మూడవ బహుమతి జెడ్పిహెచ్ఎస్ పదవ తరగతి విద్యార్థి ఉమా మహేశ్వరి కి 600 నగదు చొప్పున అందజేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో, వివిధ గ్రామాల మహిళలు విద్యార్థినిలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి ఆలయంలో చోరీకి యత్నం

**సూర్య-నవీపేట్**



మండల కేంద్రంలోని గల దర్యాపూర్ మహాలక్ష్మి ఆలయంలో శుక్రవారం అర్ధరాత్రి దొంగలు తాళాలు పగలగొట్టి చోరీకి యత్నించినట్లు స్థానికులు తెలిపారు. గేటు తాళాలు పగలగొట్టి చిలకలమ్మ తల్లి చీరను చింపి వేశారని, అలాగే బోరు పైప్ లైన్ ధ్వంసం చేసి వైపులను ఎత్తుకెళ్లారని ఈ విషయమై పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. వెంటనే సంఘటనకు పాల్పడిన వారిపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# బాల్కొండ మండల కేంద్రం లో అట్టహాసంగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ

**సూర్య బాల్కొండ**

గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ 2026 టార్చ్ ర్యాలీ మీ ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండ నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా విద్యార్థుల చే నిర్వహించడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమములో స్థానిక , స్థానిక సర్పంచ్ గాండ్ల రాజేష్ , తహసిల్దార్ శ్రీనివాస్ ఎంఈఓ మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్, బాల్కొండ ఎస్ ఐ శైలేందర్ , బాల్కొండ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, స్థానిక పిడి రాజ్ కుమార్, అన్ని గ్రామాల సర్పంచులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఫిజికల్ డైరెక్టర్లు, సీనియర్ క్రీడాకారులు టార్చ్ రాలీకి స్వాగతం పలికారు నేటి నుంచి సీఎం కప్



క్రీడలు గ్రామీణ స్థాయిలో ఆటల్లో ప్రతిభావంతులను వెలు గులోకి తెచ్చే ఉద్దేశంతో వీటిని నిర్వహిస్తున్నమన్నారు ప్రతిభావంతులు గ్రామ స్థాయి నుంచి మొదలుకుంటే రాష్ట్ర స్థాయి వరకు వెళ్లే అవకాశముంది. షెడ్యూల్ ఇదే..

నేటి నుంచి ఈనెల 22 వరకు గ్రామ స్థాయిలో, 28 నుంచి 31 వరకు మండల స్థాయిలో, ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు నియోజకవర్గ స్థాయిలో, 9 నుంచి 12 వరకు జిల్లా స్థాయిలో, 20 నుంచి 23వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహించేందుకు తేదీలను ఖరారు చేశారని

**నమోదు ఇలా...**

క్రీడలపై ఆసక్తి ఉన్న వారంతా సీఎం కప్ పోటీల్లో సులువుగా పాల్గొనవచ్చు. పాల్గొనాలనుకునే వారు వెబ్సైట్ య్స్త్ర.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఱఅ ఫోన్ నెంబర్ నమోదు చేసి ఓటీపీ ద్వారా రిజి స్టర్ చేసుకోవాలి. పేరు, తండ్రి పేరు, జిల్లా వంటి వివరాలతోపాటు పలు వివ రాలు కనిపిస్తాయి. ఆధార్ నంబర్, ఈ మెయిల్ ఐడీతోపాటు ఫొటోను అప్లోడ్ చేసిన అనంతరం రిజిస్టర్ చేసుకున్నట్లు పత్రం డౌన్లోడ్ అవుతుందని ఆయన అన్నారు వివరాలకు ఆయా గ్రామ పంచాయతీల యొక్క సెక్రెటరీలను ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని ఆయన సూచించారు.

## ప్రభుత్వ ప్రైవేటు మరియు ఎయిడెడ్ ప్రధానోపాధ్యాయులతో

# సమీక్ష సమావేశం మండల స్థాయి అధికారులు

**సూర్య బాల్కొండ**

ప్రధానోపాధ్యాయుల సమీక్షా సమావేశం మండల విద్యా వనంల కేంద్రం బాల్కొండలో నిర్వహించడం జరిగింది ప్రభుత్వ పాఠశాలల పనితీరును, విద్యా కార్యక్రమాలను మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలను చర్చించడం జరిగింది, అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఎస్సీ ఎస్టీ ప్రీమిటిక్స్ స్కాలర్షిప్ కు అప్లై చేయించాలని, భవిత సెంటర్ యొక్క, కస్తూరిబా పాఠశాల యొక్క మౌలిక సదుపాయాలు కల్పన కొరకు మంజూరైన పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని, ఎఫ్ ఎల్ ఎస్ జాతీయస్థాయి పరీక్షకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని, రాబోయే పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకుని



విద్యార్థులను సన్నద్ధం చేయాలని, ఎఫ్ ఆర్ ఎస్ హాజరు, మధ్యాహ్న భోజన వివరాలను రోజు వారిగా ఆన్లైన్లో పొందుపరచాలని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు, ఈ సందర్భంగా మండల తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షల్లో మండలాన్ని అగ్ర పథంలో ఉంచాలని, అందుకొరకు ఇప్పటినుంచి కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ విషయంలో విద్యార్థులకు కావలసిన సర్టిఫికెట్లను ఆన్లైన్ చేసిన వెంటనే అందిస్తున్నామని, ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి తరపున హాజరైన ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ భవిత సెంటర్ పనులు మరియు కేజీబీవీ యొక్క పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎన్ ఎల్ బి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి ,ఎంఐ ఎస్ సుమన్ ,, కంప్యూటర్ ఆపరేటర్ సద్గుణ సీఆర్పీలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కొరకు సే నో టూ డ్రగ్స్ కార్యక్రమం

**సూర్య బాల్కొండ/ ముప్కాల్**



నాయకుడు సంతోష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత సమాజం కొరకై సే నో టూ డ్రగ్స్ అనే నినాదంతో భూదేవ్ ఇండోర్ స్టేడియం ముప్కల్ లో బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ క్రీడలను ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ పోటీలలో వివిధ మండలాల నుంచి 20 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని క్రీడలకు దగ్గరగా ఉండి మానసిక మరియు శారీరక ఆరోగ్యంతో ఉండి జీవితంలో ఉన్నత శిఖరాలను అవరోధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో ఢ ఎం ఆర్ ఓ మరియు ఎస్సై పోలీస్ జట్ల మధ్యలో మొదటి మ్యాచ్ ప్రారంభమైనది. ఎస్ఐ జట్టు విజయం సాధించింది. అలాగే ఈ కార్యక్రమంలో నాయకుడు సంతోష్ ఫౌండేషన్ చైర్మన్ సంతోష్ గారు, స్థానిక ఎంపీడీవో రమేష్ గారు, స్థానిక ఎమ్మార్వో ముంతాజ్ ఉద్దీన్, ఎంపిఓ గౌస్, స్థానిక ఎస్సై కిరణ్ పాల్ , తెలంగాణ కబడ్డీ సంఘం ఉపాధ్యక్షులు కబడ్డీ గంగాధర్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బద్దం నర్సారెడ్డి , వేంపల్లి గ్రామ ఉపసర్పంచ్ భరత్ , స్థానిక పంచాయతీ కార్యదర్శి మల్లేష్ గారు, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, బ్యాడ్మింటన్ ముప్కల్ అధ్యక్షులు గంగరాజు గారు, సీనియర్ క్రీడాకారులు ప్రవీణ్ సంజీవ్ థామస్, దినేశ్, రఘు, శ్రీను, ప్రశాంత్,నవీన్, నందు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణులు అన్ని రంగాలలో రాణించాలి

**- జిల్లా అధ్యక్షులు వెల్మల నరసయ్య**

**సూర్య రెంజల్**



జిల్లాలోని నాయి బ్రాహ్మణులు వృత్తి తో పాటు, అన్ని రంగాలలో రాణించాలని జిల్లా అధ్యక్షులు వెల్మల నరసయ్య అన్నారు. శనివారం రెంజల్ మండల కేంద్రంలో మండల నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకున్న జిల్లా కార్యవర్గానికి ఘనంగా సన్మానం చేపట్టారు. జిల్లా అధ్యక్షులు వెల్మల నరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి దయానంద్, జిల్లా కోశాధికారి భూమేష్, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, రమేష్, లతో పాటు పలువురికి ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాయి బ్రాహ్మణులు అన్ని రంగాలలో రాణించి, అభివృద్ధి చెందాలని అన్నారు. అన్ని రంగాలలో రాణించాలంటే ముఖ్యంగా విద్యతోనే సాధ్యమవుతుందని అన్నారు. సంఘ అభివృద్ధి కోసం జిల్లాలో అన్ని మండలాల అధ్యక్షుల,కార్యవర్గ సభ్యులతో కలిసి నాయి బ్రాహ్మణుల అభివృద్ధి కొరకు జిల్లా కార్యవర్గంతో కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షులు గంధం నారాయణ, ప్రధాన కార్యదర్శి నరేందర్, నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు సాయిబాబా, సతీష్, బ్రహ్మయ్య, కిషన్, సాయిలు, నవీన్, సాయి కృష్ణ, హనుమాన్లు, శివ, నరేష్, మండలంలోని వివిధ గ్రామాల నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి వీధి దీపాల అందజేత

**సూర్య రెంజల్**



మండలంలోని నీలా గ్రామ అభివృద్ధి కొరకు మీకోసం మేము సేవా సంస్థ వ్యవస్థాపకులు రఘుపతి లక్ష్మణ్ వీధి దీపాలను, సర్పంచ్ క్యాతం యోగేష్ కు అందజేశారు. శనివారం నీల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, బిజెపి మండల అధ్యక్షుడు యోగేష్ పై అభిమానంతో, గ్రామ అభివృద్ధిలో భాగంగా సుమారు 25 వేల రూపాయలతో15 ఎల్ఈడి విద్యుత్ దీపాలను సేవా సంస్థ ద్వారా అందించినట్లు సర్పంచ్ తెలిపారు. అందించిన సంస్థ నిర్వాహకులు లక్ష్మణ్ కు సన్మానం చేసి, ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అశోక్, నవీన్, గంగాధర్ పంచాయతీ కార్యదర్శి సాయిలు తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

**సూర్య- బిక్కనూర్**




రోడ్డు భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ చెప్పారు. శనివారం మండల కేంద్ర శివారులో 44వ జాతీయ రహదారిపై ప్రమాదాలు సంభవించే ప్రదేశాలను ఎమ్మార్వో సునీతా దేవితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, వాహన వేగాన్ని నియంత్రించి నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఎస్సై ఆంజనేయులు, రెండవ ఎస్ఐ నరేందర్, అధికారులు, జిఎంఆర్ సిబ్బంది యువకులు పాల్గొన్నారు

## సాలూర లో సీఎం కప్ క్రీడల కాగడా ర్యాలీ

**సూర్య బోధన్**



సాలూర మండల కేంద్రంలో మండల ప్రజాపరిషత్ ఆధ్వర్యంలో శనివారం సీఎం కప్ క్రీడల కాగడా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి గాంధీ విగ్రహం వరకు, అక్కడి నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హెచ్.శ్రీనివాస్, తహసిల్దార్ శశిభూషణ్, రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి, ఎంఈఓ రాజీ మంజూష పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ సోక్కం లావణ్య, ఉపసర్పంచ్ బుయ్యన్ సురేష్, పీఆర్టీయూ మాజీ జిల్లా అధ్యక్షుడు ఇళ్తేపు శంకర్, హుంసా సర్పంచ్ శివకుమార్ తదితరులు హాజరయ్యారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, పంచాయతీ కార్యదర్శులు, యువకులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడల ప్రాధాన్యతను చాటిచెప్పారు.

## గ్రామ మంజీరా కు సంబంధించిన ఇసుకను

# అదే గ్రామానికి అనుమతులు ఇవ్వాలి

**-ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు**

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు గ్రామ మంజీరా కు సంబంధించిన ఇసుకను బీర్కూరు గ్రామంలో నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని శనివారం లబ్ధిదారులు తహసిల్దార్ సవాయి సింగ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొనుటకు ఇసుకను మంజూరు చేయకపోవడంతో పక్క గ్రామాల నుండి అధిక ధరకు ఇసుకను కొనుగోలు చేస్తున్నామని, దీంతో ఇతర ప్రాంతాల నుండి ఇసుకను తెచ్చుకోవడం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని స్థానిక గ్రామానికి సంబంధించిన ఇసుకను అదే గ్రామానికి అవసరాలకు కేటాయిస్తే త్వరితగతిన ఇండ్లు పూర్తి చేసుకునే అవకాశం ఉంటుందని, దీంతోపాటు లబ్ధిదారులపై అధిక భారం పడకుండా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బసవరాజ్, అరిగే గంగులు, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# ఓట్లు అడిగే నైతిక హక్కు బిఆర్ఎస్‌కే ఉంది

**సూర్య,భీమ్‌గల్**

భీమ్‌గల్ మున్సిపాలిటీలో ఓట్లు అడిగే నైతిక హక్కు బి. ఆర్.ఎస్ పార్టీకే ఉందని మాజీ మంత్రి ,బాల్కొండ నియోజకవర్గ శాసనసభ్యుడు వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.పట్టణ కేంద్రం లోని ఎల్‌జే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పట్టణ స్థాయి కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొని ప్రసంగి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలే మన పార్టీ బలానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో 40 పైగా సర్పంచులను,ఏడు మండల కేంద్రాల్లో ఐదు మండల కేంద్రాల సర్ప ంచ్లను మనమే గెలిపించుకున్నామని, గ్రామ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు.అధికారంలోకి రాక ముందు భీంగల్ పరిస్థితి ఎలా ఉండేదో, ఇప్పుడు ఎలా మారిందో ప్రజలందరికీ తెలుసన్నారు. తన కు ఎమ్మెల్యేగా అవకాశం రాకముందు భీంగల్ మురికి కాలువలు, చెడిపోయిన రోడ్లు, అపరిశు భ్రతతో ఉండేదని, తాను పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో భీంగల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు.కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలోనే భీంగల్‌ను మున్సిపా లిటీగా మార్చగలిగామని, మున్సిపాలిటీగా ఏర్పడిన వెంటనే కేటీఆర్ ద్వారా 35 కోట్ల నిధులు రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి మంజూరు చేయించామని తెలిపారు. అదేవిధంగా ఆర్అండ్‌బీ శాఖ ద్వారా సెంట్రల్ లైటింగ్,



డివైడర్ల కోసం మరో 15 నుంచి 20 కోట్ల వరకు నిధులు తీసుకురాగలిగామని చెప్పారు. ప్రతి వెయ్యి ఓట్లు ఉన్న వార్డుకు సుమారు 6 కోట్ల వరకు నిధులు కేటాయించేలా అభివృద్ధి చేశామని వివరించారు.మిషన్ భగీరథ పథకం ద్వారా భీంగల్‌లో ఇంటింటికి నల్లనీరు అందిం చామని, 35 కోట్లతో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి, రైతుల కోసం 15 కోట్లతో 3 చెక్‌డ్యామ్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఈ అభివృద్ధి కారణంగానే భీంగల్ మున్సిపాలిటీలో ఓటు అడిగే హక్కు మనకే ఉందన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మనం మంజూరు చేసిన నిధులతో పనులు కూడా పూర్తి చేయడం లేదని తీవ్ర విమర్శలు చేశారు. వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణాన్ని పూర్తి చేయకుండా, కాంట్రాక్టర్ల కు బిల్లులు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అలాగే 3 కోట్లతో చేపట్టిన వెజ్– –నాన్ వెజ్ మార్కెట్ పనులను సగంలోనే నిలిపివేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల ముందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంటింటికి తిరిగి గ్యారంటీ కార్డులు కాంగ్రెస్ నాయకులతో పంచించారని గుర్తు చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ గ్యారంటీలను పూర్తిగా అటకెక్కించారని విమర్శించారు.అందుకే టీఆర్ఎస్ పార్టీ “కాంగ్రెస్ బాకీ కార్డు”ను రూపొందించిందని, ఈ కార్డుల ద్వారా గత రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఎంత బాకీ పడిందో ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు.2500 చేయూత పెన్షన్, 4000 ఆసరా పెన్షన్ పెంపు, తులం బంగారం, విద్యాభరోసా కార్డు, విద్యార్థినులకు స్కూటీలు, రెండు లక్షల ఉద్యోగాలు, 4000 నిరుద్యోగ భృతి, 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా 15,000, ప్రతి పంటకు 500 బోనస్ వంటి అనేక హామీలను కాంగ్రెస్ అమలు చేయలేదని తెలిపారు.కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడగడానికి ఇంటికి వచ్చినప్పుడు ఈ బాకీ కార్డును చూపించి, హామీలు నెరవేర్చితేనే ఓటు వేస్తామని, లేకపోతే ఓడిస్తామని ప్రజలు స్పష్టంగా చెప్పాలని పిలుపునిచ్చారు.పార్టీలో టికెట్లు ఆశించే వారు ఎంతమంది ఉన్నా, ఎవరికి టికెట్ వచ్చినా అందరూ కలిసికట్టుగా పనిచేసి గెలిపించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఉందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థులను ప్రజలు ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారని వేముల ప్రశాంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దొంకంటి నర్సయ్య, ఎక్స్ జెడ్పిటిసి రవి, ఎక్స్ ఎంపిపి మహేష్,గ్రాూజూ చైర్మన్ శివసారి నర్సయ్య, జిల్లా కో అప్షన్ మొయిాజ్, పసుల ముత్తేన్న, శర్మ నాయక్, మాణిక్యాల శ్రీనివాస్,తుక్కజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఓ ను సన్మానించిన తహసిల్దార్

**సూర్య-నవీపేట్**



ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నవంబర్ 4 2025 నుంచి డిసెంబర్ 4 2025 వరకు కొనసాగిన ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐ ఆర్) ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులు ఓటర్ల నుంచి వివరా లను సేకరించే క్షేత్రస్థాయి పనిని నిర్వహిస్తారు. ఈ ప్రక్రియలో భాగంగా మండలంలోని తుంగిని కారోబార్ శ్రీనివాస్ బిఎల్ఓ గా విధులు నిర్వహి స్తూ 75 శాతం ఎస్ఐఆర్ ను సకాలంలో పూర్తి చేసినందుకు డివిజన్ అదనపు కలెక్టర్ వికాస్ మహంతి ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ వెంకటరమణ శనివారం ఘనంగా సన్మానించి బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా తాహాసిల్దార్ వెంకటరమణ మాట్లాడుతూ. మండలంలో 54 మంది బిఎల్ఓ లు ఉండగా తుంగిని కారోబార్ గా విధులు నిర్వహి స్తూ బిఎల్ఓ గా 75% ఎస్ఐఆర్ పూర్తి చేయడం అభినందనీ యమని అన్నారు. శ్రీనివాస్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క బిఎల్ఓ ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసి బహుమతులు గెలుచుకోవాలని సూచి ంచారు. గత సంవత్సరం కూడా శ్రీనివాస్ ఎస్ఐఆర్ ను సకాలంలో పూర్తిచేసి అదనపు కలెక్టర్ చేతుల మీదుగా సన్మాన పొందిన విషయం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప తాహాసిల్దార్ రంజిత్ కుమార్, ఆర్ ఐ సాయిలు, జూని యర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, సర్వేయర్ శ్రావణ్, అనిత, భూమయ్య, ప్రభాకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృషి ఫలితమే నాగన్న మెట్ల బావి అభివృద్ధికి నిధులు

**సూర్య,లింగంపేట్**



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ కృషి ఫలితంగా లింగంపేట్ నాగన్న మెట్ల బావికి, పోచారం ప్రాజెక్టుల పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం 5 కోట్లు నిధులు మంజూరు చేసిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన సమావేశంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ నాగన్న మెట్ల బావి,పోచారం ప్రాజెక్టు లను పర్యాటక కేంద్రాలుగా గుర్తించి అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రికి పలుమార్లు వివరించారని అన్నారు.టీజీటీడీసీ కార్యాలయాలను సందర్శించి అధికారులతో సమావేశమై ఈ ప్రాంతాల అభివృద్ధికి అవకాశాలు కల్పించాలని కోరారు.అంతేకాకుండా గతంలో ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును ప్రత్యక్షంగా నాగన్న మెట్ల బావిని చూసేందుకు ఆహ్వానించారని పేర్కొన్నారు.ఆ సమయంలో నాగన్న మెట్ల బావి, పోచారం ప్రాజెక్టు విశిష్టతలను ఎమ్మెల్యే మంత్రికి పర్యాటక కేంద్రంగాలుగా అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని వివరించారు.శనివారం ప్రభుత్వం నాగన్న మెట్ల బావి,పోచారం ప్రాజెక్టు పర్యాటక రంగంగా అభివృద్ధి చేసేందుకు 5 కోట్ల నిధులు విడుదల చేసేందుకు జీవో చారి చేసిందన్నారు. లింగంపేట్,పోచారం ప్రాజెక్టు ప్రాంతం మౌలిక వసతులు మెరుగుపడి పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుంది అన్నారు.నాగన్న మెట్ల బావికి నిధులు మంజూరుకి కృషిచేసిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను వెలికి తీయడమే ముఖ్య ఉద్దేశం

**- ఎంపీడీవో శ్రీనిధి**

**సూర్య,బీర్కూర్**

గ్రామీణ క్రీడాకారులను వెలికితీయడమే సీఎం కప్ ముఖ్య ఉద్దేశం అని ఎంపీడీవో శ్రీనిధి తెలిపారు. బీర్కూరు మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడా పోటీలకు సంబంధించి కాగడను వెలిగించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనిధి మాట్లాడుతూ మట్టిలో మాణి క్యాల లాగా, గ్రామంలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను తయారు చేయడమే ముఖ్య ఉద్దేశం గా, ప్రతి గ్రామంలో సీఎం కప్ క్రీడలు ప్రభుత్వం నిర్వహిస్తుందని, ప్రతి ఒక్కరూ యువతి, యువకులు పేర్లు నమోదు చేసుకొని క్రీడలలో పాల్గొనాలని, ఉత్తమ క్రీడకారులను జిల్లా స్థాయి, తరువాత రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాల నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి



సీఎం కప్ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మతేజ, ఏఎంసి వైస్ చైర్మన్ యామరాములు, ఉపసర్పంచ్ పరమేష్, మాజీ ఎంపీపీ రఘు, ఏఎస్ఐ అమ్మ కాంగ్రెస్ నాయకులు శశికాంత్, బసవరాజ్, రాజు, కొరిమేరఘు తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ అండ్ అలైవ్ అవగాహన కార్యక్రమం

**సూర్య బాల్కొండ / ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం నిర్వహించిన ఆరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమంలో ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాల్లో యువకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ పెట్టుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించారు.లైసెన్స్, సైబర్ క్రైమ్ వల్ల కలిగే నష్టాల్ని కూలంకషంగా తెలిపారు. అనంతరం ఎస్సై కిరణ్ పాల్ మాట్లాడుతూ సమాజంలో ప్రమాదాలు జరుగుతున్నప్పుడు పోలీసు లకు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొమ్ముల సాయవ్వ శ్రీనివాస్, విడీసీ ప్రెసిడెంట్ కట్ట మహేష్, మాజీ సర్పంచ్ ముసు గు భూమేశ్వర్, ఉప సర్పంచ్ చిన్నయ్య, కే గంగాధర్, బద్దం నర్సారెడ్డి, నాయకుడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని జ్ఞాపకార్థం టోర్నీని నిర్వహించడం గర్వకారణం

**- సర్పంచ్ ధర్మతేజ**

**సూర్య,బీర్కూర్**



స్నేహితుని జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నీ ని నిర్వహించడం చాలా గర్వకారణ మని బీర్కూర్ సర్పంచ్ ధర్మ తేజ తెలిపారు. గత వారం రోజులుగా నిర్వహిస్తున్న కీర్తిశేషులు ప్రదీప్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ బహు మతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని ప్రతి ఒక్క క్రీడాకా రుడు క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని ఆయన తెలిపారు. అనం తరం పోటీలో ప్రథమ బహుమతి గెలుపొందిన ఎస్ ఎస్ ట్రావెల్స్ బాన్సు వాడ క్రీడాకారులకు 21,000 రూపాయల నగదు, ట్రోఫీని రన్నర్ బీర్కూర్ గ్రామ క్రీడాకారులకు 11వేల రూపాయల నగదు, ట్రోఫిని ఉపసర్పంచ్ పరమేష్ పటేల్ తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సవాయిసింగ్ ,ఎంపీడీవో శ్రీనిధి, కార్యదర్శి గంగారం, టోర్నమెంట్ నిర్వాహకులు కొర్రి కృష్ణ, భవాని సింగ్, నాగు, తరుణ్, నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## శురువైన గల్లీ ముచ్చట్లు...

### -కొందరికి కేంద్రం..! మరికొందరికి భేదం..!!

**సూర్య కామారెడ్డి టౌన్**



రానే వచ్చింది మున్సిపల్ ఎన్నికల వేడి మొదలైంది రిజర్వేషన్లతో గల్లీ ముచ్చట్లు అది గల్లీ నుండి టికెట్ వచ్చే ఢిల్లీ వరకు... కొనసాగుతున్న వైనం, దీనితో అనుకున్నది ఒకటి జరిగింది ఒకటి అని కొందరికి అను కున్నా రిజర్వేషన్ రాక మరికొందరికి జనరల్ రాక లేడీస్ రావడంతో తర్జనభర్జనల మధ్య ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితిలో పార్టీ కార్యకర్తలు స్వతంత్ర అభ్యర్థులు ఇతరులు ఇలా ఎందరో కామారెడ్డి మున్సిపల్ లో రిజర్వేషన్ల గల్లంతు, అదేవిధంగా ఒకే వార్డులో ఒకే పార్టీకి ఇద్దరు అభ్య ర్థుల పోరు తల పట్టుకుంటున్న నాయకులు, ఎట్టకేలకు మున్సిపల్ నగారా మోగినట్టే ఎన్నికల షెడ్యూలే తరువాయి....!

## ఫార్మా కంపెనీ ఏర్పాటుకు ప్రయత్నిస్తే ఆమరణ దీక్ష చేస్తా

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో ఏర్పాటు చేయనున్న ఫ్యూజన్ ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయవద్దని మండలంలోని 18 గ్రామాల పాలకవర్గ సభ్యులు ఈనెల 7వ తేదీన ఏకగ్రీవ తీర్మానాలు చేశారని, ప్రజాభిప్రాయ సేకరణలో కూడా ముక్తకంఠంతో కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ అదనపు కలెక్టర్ కు, కాలుష్య నివారణ అధికారికి లిఖితపూర్వకంగా రాసి ఇచ్చినట్లు, మండలంలోని కంచర్ల గ్రామ యువ నాయకుడు గొల్ల మహేందర్ యాదవ్ చెప్పాడు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ జరిగిన తర్వాత కంపెనీ యజమాన్యం కంపెనీ ఏర్పాటు పనులు మొదలుపెడితే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని ఆయన చెప్పారు. ఇప్పటికే మండలంలో ఉన్న కంపెనీల వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతు న్నారని, మండలంలో మరో ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయకుండా యువ దళాన్ని ఏర్పాటు చేసి అడ్డుకుంటామని, మండల ప్రజల భవిష్యత్తు తమకు ముఖ్యమన్నారు. మండల యువత తనతో కలిసి ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేయకుండా రావాలన్నారు.